# మన బడి; నాడు-నేడు పనులు చేపట్టుటకు సూచనలు.

1. GO Ms No. 87 of School Education (Prog-II) Department dated 30-11-2019.
2. GO Ms No. 22 of School Education (Prog-II) Department dated 06-05-2020.
3. Government of Andhra Pradesh, School Education Department. Memo. No. 13021/69/MBNN/2020 Dated 13-05-2020.

పైన చూపబడిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం...........

"నాడు-నేడు ఫేజ్-1" ద్వారా మనం దేవాలయంలా భావించే మరియు మనకు జీవనోపాధిని అందించి బావి భారత పౌరులను తీర్చిదిద్దే మన పాఠశాలల పనులను సత్వరం పూర్తిచేసి పాఠశాల పునః ప్రారంభంనాటికి మన ప్రభుత్వం ఆశించినట్లు అన్నివసతులు ఏర్పాటు చేసుకొని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకొనుటకు కొన్ని సూచనలు:

1. జిల్లాలోని అన్ని పాఠశాలల పేరెంట్స్ కమిటీ అకౌంట్ ల యందు "మన బడి నాడు-నేడు" పనుల నిమిత్తం పాఠశాల ప్రాజెక్ట్ కాస్ట్ మొత్తంలో 15% రివాల్వింగ్ ఫండ్ గానమోదు చేయుట జరిగినది.
2. నాడు నేడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గారికి SMS ద్వారా Messages వచ్చినవి.
3. ఇప్పుడు విడుదల చేసిన Amount ఏదో ఒక Component కు చెందినది కాదు. మనం పాఠశాల పేరెంట్స్ కమిటీల ద్వారా పాఠశాలలలో చేపట్టవలసిన 1. టాయిలెట్ల నిర్మాణ పనులు, 2. ఎలక్ట్రిఫికేషన్, 3. మేజర్ & మైనర్ రిపేర్లు, 4. త్రాగు నీటి వసతి అనే 4 Components కు ఖర్చు చేయవచ్చు.
4. ప్రధానోపాధ్యాయులందరూ వెంటనే మినిట్స్ బుక్, క్యాష్ బుక్, జనరల్ లెడ్జర్, స్టాక్ రిజిస్టర్, ఓచర్/ రశీదు పుస్తకాలను కొనుగోలు చేసుకోవాలి.
5. ప్రధానోపాధ్యాయులు <u>వెంటనే</u> మీ మీ పాఠశాలల పేరెంట్స్ కమిటీ సమావేశాలను ఏర్పాటు చేసుకొని మీ పాఠశాలకు జమ చేయబడిన Amount గూర్చి, చేయవలసిన పనులను గూర్చి మరొక సారి చర్చించుకొని, మీ పాఠశాలలో పై పనులు చేపట్టుటకు అవసరమైన వస్తు సామగ్రి (ఇటుకలు, కంకర, స్టీలు, ఎలెక్ట్రిక్ వైరింగ్ సామాగ్రి, ప్లాస్టిక్ పైపులు, టాయ్లెట్ తలుపులు, బందులు మొ.నవి) వివరములు మీ AE గారినుండి తీసుకొని, ప్రభుత్వముచే సరఫరాచేయబడు సామాగ్రి తప్ప ( Wash basins, commodes, Urinal bowls, fans, Furniture , Green chalk boards, Painting) మిగిలినవి కొనుగోలు చేయుటకు కమిటీ తీర్మానం చేసుకొని, మీకు అందు బాటులో ఉన్న పేరెంట్స్ కమిటీ సభ్యులు, HM, CRP, Engineering Assistant మరియు AE గారు కలసి ప్రభుత్వం వారు నిర్దేశించిన కంపెనీలకు చెందిన నాణ్యమైన సామాగ్రిని, సరసమైన ధరలకు బేరమాడి కొనుగోలు చేసుకోవాలి.
6. కొనుగోలు చేసిన సామాగ్రి కొరకు షాపు పేరున చెక్ రూపంలో సొమ్మును చెల్లించాలి. ప్రతి చెక్ పై HM, బ్యాంక్ అకౌంట్ కొరకు ఏర్పాటు చేసుకొన్న 5 మంది సభ్యులు మరియు AE గారు సంతకాలు చేయాలి.ఒక వేళ ఏదైనా పరిస్థితులవల్ల 5 మంది PC సభ్యులు అందుబాటులో లేకుంటే కనీసం ముగ్గురు సభ్యులైనా తప్పక సంతకం చేయాలి.
7. షాపువారు ఇచ్చిన బిల్లులపై HM, PC ఛైర్మన్ సంతకాలు చేయాలి. ఆబిల్లును ఫోటో తీసి MBNN app లో అప్ లోడ్ చేయాలి.
8. కొనుగోలు చేసిన సామాగ్రి వివరాలు, వినియోగ వివరాలు, నగదు జమ-ఖర్చుల వివరాలు, చెక్ / ఓచర్ చెల్లింపు వివరాలను తేదీ వారీగా సంబంధిత రిజిస్టర్ లలో HM గాని, ఒక టీచర్ ఎవరైనా నమోదు చేయాలి, సంబంధిత బిల్లులను క్రమంగా భద్రపర్చాలి.(రిజిస్టర్ల నిర్వహణ ఎలాచేయాలో ఇప్పటికే ఒక మాడ్యూల్ ద్వారా మీకు తెలియజేయబడినది)
9. మీ పాఠశాలకు రావలసిన సిమెంట్, ఇసుక లను AE గారు STMS లో అప్ లోడ్ చేసి ఉంటారు. ఒకవేళ మీకు సిమెంట్, ఇసుక ఇంతవరకు పాఠశాలలకు చేరియుండకపోతే వెంటనే మీ AE

గారిని సంప్రదించాలి, ఏదైనా సమస్య ఉంటే జిల్లా అధికారులను (APC గారిని) సంప్రదించాలి. సిమెంట్ ను తలుపులు, కిటికీలు సరిగా ఉన్న గదిలో భద్రపర్చాలి.

10. PC సభ్యులు, AE, Engineering Assistant మరియు HM గార్ల సమక్షంలో పైన నిర్దేశించిన పనులు చేయుటకు సంబంధించిన స్థానికంగా ఉన్న మేస్త్రీలను పిలిపించి ప్రతి పనిచేయుటకు ఏకమొత్తముగా (చ.అడుగులు/చ.మీటర్ల లెక్కన) మాట్లాడుకొని, పని ఎప్పటిలోగా పూర్తిచేయాలో నిర్ణయించుకొని అంగీకారపత్రం (మీకు గతంలోనే నమూనా ఇవ్వబడినది) వ్రాసుకోవాలి. ఎట్టి పరిస్థితులలోను దినసరి వేతనమునకు పనిచేయించరాదు.నిర్మాణానికి కావలసిన మెటీరియల్ మాత్రమే మీరు ఏర్పాటుచేయాలి. మిగిలిన అన్ని వస్తువులు అనగా సిపాయిలు, గమేళాలు, పరంజి కర్రలు, తాళ్ళు, మిక్సర్, వైబ్రేటర్ మొదలగునవి అన్నీ మేస్త్రీలే సమకూర్చుకోవాలి.
11. మెటీరియల్ అంతా సిద్ధంగా ఉన్నది, మేస్త్రీలతో ఒప్పందం అయినది కనుక వెంటనే 4 పనులను ఏకకాలంలో మొదలుపెట్టవలెను.
12. ప్రభుత్వం విడుదలచేసిన 15% రివాల్వింగ్ ఫండ్ లో 1/3 వంతు సొమ్ము ఖర్చు కాగానే ఖర్చైన సొమ్ము మొత్తం కొరకు రిజల్యూషన్ చేసి MBNN app లో HM లాగిన్ నుండి అప్ లోడ్ చేస్తే తిరిగి అర్హతగల సొమ్ము మీ PC అకౌంట్ కు జమచేయబడుతుంది.
13. ప్రభుత్వముచే సరఫరా చేయబడు Wash basins, commodes, Urinal bowls, fans, Furniture , Green chalk boards, Painting సంబంధించి ఖచితముగా పాఠశాలకు కావలసిన వాస్తవ సంఖ్యను MBNN app లో నమోదుచేయాలి. కొద్దిపాటి రిపేర్ లేదా పెయింట్ లతో సరిచేయగల ఫర్నీచర్ ను మేజర్ & మైనర్ రిపేర్ నుండి రిపేర్ చేసుకోవచ్చు. అవసరమునకు మించి ఫర్నీచర్ ను నమోదు చేయకూడదు.
14. ప్రతి component కు సంబంధించి 3 దశల ఫోటోలను CRPలు ( బేస్మెంట్/ ప్రారంభం, రూఫ్ లెవల్/ మధ్యస్థ దశ మరియు పూర్తి అయిన తరువాత) MBNN app లో తప్పక నమోదుచేయాలి. దీనికి సంబందించిన Login ID, Passwords ఇప్పటికే మీకు ఇవ్వబడినవి.
15. ప్రతి పని పూర్తి అయిన వెంటనే AE గారు M Book రికార్డ్ చేసి STMS లో నమోదు చేయాలి.

☞ **ముఖ్యమైన గమనికలు:**

- మన బడి; నాడు-నేడు పనులు పూర్తిగా PC ల ఆద్వర్యంలోనే చేపట్టాలి.
- HM ఖర్చుచేసే ప్రతి రూపాయికి జవాబుదారు కావున ఖర్చుచేసే ప్రతి సమయంలో PC ఆమోదము, సంబంధిత పుస్తకాలలో నమోదు తప్పనిసరిగా చేయవలెను.
- PC ఆమోదంతో HM వద్ద అత్యవసర ఖర్చుల కోసం ఎప్పుడూ రూ. 5,000/- ఉంచుకోవాలి.
- మెటీరియల్ కొనుగోలు, చెల్లింపుల విషయంలో తప్పనిసరిగా పారదర్శకత పాటించాలి. కొనుగోలు PC ఆధ్వర్యం లోనే జరగాలి, ఏవిధమైన మధ్యవర్తులు ఉండరాదు. దీనికి HM బాధ్యులు.
- చెల్లింపుల విషయంలో అన్ని సందర్భాలలో Check ఇవ్వడానికే అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. రూ. 5,000/- లపైబడిన అన్ని చెల్లింపులు తప్పనిసరిగా Check ల ద్వారానే చెల్లించాలి.

- మెటీరియల్ నాణ్యత విషయంలో AE గారిదే పూర్తి బాధ్యత.

**పై పనులు 15-07-2020 నాటికి పూర్తి అగునట్లు MEOs, HMs, PC సభ్యులు మరియు AE గార్లు ఒక ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవలెను.**

| S.No | Name of the item | Targeted dates | |
|---|---|---|---|
| | | From | To |
| 1 | Purchase of MBNN registers. | **18-05-2020** | - |
| 2 | Download of MBNN app | **18-05-2020** | - |

| | | | |
|---|---|---|---|
| 3 | Component wise Material indent by AEs | **18-05-2020** | **19-05-2020** |
| 4 | Identification and MOU with the Masson, Electrician, Plumber & carpenter | **18-05-2020** | **19-05-2020** |
| 5 | Procurement of Sand and Cement | **18-05-2020** | **20-05-2020** |
| 6 | Procurement of material for all Components by PCs , HMs, CRPs & AEs | **18-05-2020** | **20-05-2020** |
| 7 | Uploading of indent in MBNN app for the supply of material from the Government by HMs | **19-05-2020** | **22-05-2020** |
| 8 | Completion of Electrification and Plumbing work | **21-05-2020** | **27-05-2020** |
| 9 | Completion of Drinking water facility | **21-05-2020** | **30-05-2020** |
| 10 | Completion of Toilets Construction/ Repairs | **21-05-2020** | **15-06-2020** |
| 11 | Completion of Major & minor repairs | **21-05-2020** | **30-06-2020** |
| 12 | Completion of Compound wall | **21-05-2020** | **15-07-2020** |
| 13 | Fixing of Fans, Tube lights, & Green Chalk Boards | **16-07-2020** | **31-07-2020** |
| 14 | English lab | **16-07-2020** | **31-07-2020** |
| 15 | Completion of Painting | **01-07-2020** | **31-07-2020** |

**ITEM WISE ACTION PLAN FOR IMPLIMENTATION OF MBNN WORKS**